
# దీప్తి

కప్పగంతుల మల్లికార్జునరావు



డాన్సు సీక్వెన్సులో దెబ్బలు తింటున్నాడు కొత్త హీరో!

హీరోగారికి మరింత ప్రేక్టీస్ కావాలి మీరు కాస్తంత రెస్ట్ తీసుకోండి దీప్తి బీపీ పెరిగిన ప్రొడ్యూసర్ అన్నాడు

కొత్త హీరో స్టెప్పుల కింకా అలవాటు పడలేదు కానీ దీప్తికి నచ్చిన నటుడతను అతనిపేరు సుచంద్ర

ప్రేమ సీన్స్‌లో ఎంత సహజంగా నటించాడో

ప్రేమకి హృదయమే వుంది సుజాత ఆలోచనా శక్తి లేదు ఎందుకు ప్రేమించావంటే ఏం చెప్పను? ఆలోచించి ప్రేమించలేదు యిప్పుడు కూడా ప్రేమించగలనే కాని ఆలోచించలేను

అతను అభినయిస్తూ ఆ డైలాగు చెప్తుంటే త నని నిజంగా ప్రేమించిన అనుభూతి!

తన్మయత్వం!

ఆ తన్మయత్వంలో ఎవేవో గుర్తులు

మేడమ్ టిఫిన్ పంపమంటారా? ప్రొడ్యూసర్ గారు అడగమన్నారు

దీప్తికి నవ్వు వచ్చింది

ఆమెకు మొదటి చాన్సు నిచ్చింది యీ ప్రొడ్యూసరే అది కూడా ప్రేమ సినిమానే బుక్ చేసే ముందు ఎన్ని కండిషన్లు పెట్టేడు?

షూటింగ్ రోజుల్లో తనకి సరైన తిండి పెట్టేడా? ఎంత నిమా?

అమ్మా యిక్కడ తిండి ముఖ్యంకాదు గ్లామర్ ముఖ్యం శరీరం బలిస్తే దేనికీ పనికిరావు నీ సంగతెలావున్నా ముందు నా పని గోవిందా అవుతుంది

అలాంటి మనిషి యిప్పుడు చీటికీ మాటికీ టిఫిన్ కావాలా డ్రింక్స్ కావాలా అని మర్యాద చేస్తున్నాడు ఆ మర్యాద వ్యక్తిగా తనకికాదు తన పేరుకున్న గ్లామర్‌కి

వద్దు థేంక్స్ చెప్పు

సుచంద్ర స్టెప్పులు ప్రేక్టీస్ చేస్తుంటే చూస్తూ కూర్చుంది దీప్తి

అచ్చం సుచంద్రలాగే వుంటాడు ప్రకాశ్ డైలాగులు అలాగే చెప్తాడు.

సినిమాలో తన హీరో సుచంద్ర

జీవితంలో తన హీరో ప్రకాశ్

ప్రకాశ్ ఎన్ని కబుర్లు చెప్పేడు? ఎంత ప్రేమ

నిచ్చాడు? ఎంత బాగా బులిపించాడు మురిపించాడు ఆఖరినదంతా మధుర స్వప్నమే అయింది

తను నిజ జీవితంలో నుంచి యీ సినీ జీవితంలోకి నెట్టి వేయబడింది

యిక్కడ ఎన్ని మిట్టపల్లాలు? ఎన్ని పోరాటాలు?

అన్నీ అధిగమించి తను యీ స్థితికి వచ్చింది

తన కివాళ పేరుంది డబ్బుంది

కానీ ప్రేమ ఏదీ? ఆత్మీయులేరీ?

అందరికీ తను కావాలి పైకి అంతా మర్యాదలు నటిస్తారు

కానీ తనొక భోగ్యవస్తువు

దంతపు పైపు గొట్టం ముఖమల్ తివాచీ

'మొదటి పిక్చర్‌లో చాన్స్ యిచ్చినప్పుడే వొక చూపు చూచుకోవల్సింది పొరపాటు అయి పోయింది యిప్పుడు కావాలంటే అందుతుందా అది!'

ఎవరోకాదు యీ సినిమా ప్రొడ్యూసర్ తన వెనుక అన్న మాటలివి .

అతనేమిటి? అందరిదీ అదే దృష్టి

కానీ తనకి కావల్సింది కామతృప్తి కాదు

ప్రేమమాధుర్యం ఆత్మీయత

సినిమాలో, సుచంద్ర పాత్రలాంటి హీరో

'మేడమ్ షాట్‌కి రెడీ చేస్తున్నారు ప్రొడ్యూసర్ గారు చెప్పమన్నారు '

మేకప్ టచెస్ చేసుకొని షాట్‌కు రెడీ అయింది

'బి ఫ్రీ మిస్టర్ సుచంద్రా నేను నీ ప్రేయసిననే అనుకో టాప్ హీరోయిన్‌లా భావించకు ప్లీజ్

సుచంద్ర విస్తుపోయాడు

'థాంక్యూ అలాగే

రీ టేక్ లేకుండా ఆనాటి షూటింగ్ పూర్తయింది

తనని కలవటానికి వస్తున్న ఫేన్స్ వెనుక అతనూ రావటాన్ని దీప్తి గమనించింది

సన్నగా పొడుగ్గా పెరిగిన గడ్డంతో పీక్కుపోయిన బుగ్గల్తో అతను అతను

ఆ నడక అతనిదే

అతను అల్లంత దూరంలో ఆగిపోయాడు

ఫేన్స్‌తో నాలుగు ముక్కలు నవ్వుతూ మాట్లాడి పంపించింది

అతనప్పుడు నాలుగడుగులు ఆమె వైపు వేసేడు

ఆమె అతనివైపు నాలుగడుగులు వేసింది

'మీరు మీరా! మీరేనా?'

'అవును నేనే '


'రండి- లోపలికి అలా వున్నారేం?'

అతడిని లోపలికి తీసుకెళ్ళింది

'బాగున్నావా?' అతను సోఫాలో జారగిలపడూ అన్నాడు

'యిలా వున్నాను మీరేమిటి అలా అయి పోయారు?'

'ఆకలేస్తోంది అన్నం తిని నాలుగు రోజ లయింది '



ఆనంద గణపతీ, గణముల కధిపతీ

(చిత్రం దేవు దీక్షితులు

## దీప్తి

'అయ్యో అలాగా? అయితే లేవండి స్నానం చేస్తారా?'

అతను చటుక్కున ఆమె వైపు చూచాడు కళ్ళు మెరిసేయి

'నాకు స్నానం అంటే యిష్టమని నీ కింకా గుర్తుందే?'

అతను స్నానం చేసేడు భోజనం ఆమే వడ్డించింది

'నీకు అన్యాయం చేసినందుకు భగవంతుడు నాకు తగిన శాస్తి చేసేడు '

'కమల బాగుందా?'

'చింతామణి దానికేం? నన్నే అన్ని విధాల అన్యాయం చేసింది దిక్కు తోచని స్థితిలో నిన్ను వెతుక్కొంటూ వచ్చాను నన్ను క్షమిస్తావా లలితా?'

లలిత! అది తన అసలు పేరు

'ప్రేమించిన నీకు అన్యాయం చేసేను అందుకు నాకు తగిన శాస్తి జరిగింది లల్తా నువ్వు కాదంటే నాకు ఆత్మహత్యే శరణ్యం ఒక స్త్రీని అన్యాయం చేసినందుకు మరొక స్త్రీ చేత సర్వ నాశనం చేయబడ్డాను లల్తా అంతకన్నా యింకా శిక్ష ఏం కావాలి?'

అలాంటి డైలాగ్స్ చెప్పి ప్రకాశ్ తనను లొంగదీస్తాడు అది అలవాటే!

కానీ యిప్పుడు తను ప్రేమకు లొంగిపోతే ఎలా?

'అద్దాల భవనంలో వున్న పాలరాతి బొమ్మలాంటి దాన్ని ప్రకాశ్ యిప్పుడు నేను యీ భవనంలో జరిగే దాన్ని, అంతా చూస్తుంటారు ఏమాత్రం వీలు చిక్కినా యీ పాలరాతి బొమ్మను పగలగొట్టటానికి చాలామంది పొంచి వున్నారు '

'నాకు తెల్సు లల్తా అది కూడా ఆలోచించే నీ దగ్గరి కొచ్చాను నావల్ల నీ జీవితం మరోసారి అన్యాయం కావటం నాకు మాత్రం యిష్టమా? నీ ప్రేమికుడిగా, ఆత్మీయుడిగా నాకు ఆశ్రయం యివ్వవద్దు నీ సర్వెంట్‌గా నీ యింట్లో నాకాశ్రయం యివ్వు చాలు

ప్రకాశ్ తన సర్వెంట్!

ఒకప్పుడు తన సర్వస్వం అయిన వ్యక్తి యీనాడు తన సేవకుడా?

'ప్రేమకు- ఆకర్షణకు గల వ్యత్యాసాన్ని కమల ద్వారా తెల్సుకొన్నాను లల్తా కమల నన్ను ఆకర్షించింది నిన్ను నేను ప్రేమించాను ఆకర్షణ వొకనాటికి చస్తుంది ప్రేమ చిరంజీవి లల్తా నేను యిప్పటికీ నిన్ను ప్రేమిస్తున్నాను నిన్ను కూడా నన్ను ప్రేమించమని కోరను కానీ నీ సర్వెంట్‌గా వుండి నా తప్పుల్ని దిద్దుకొనే అవకాశం మాత్రం యివ్వు బంధాలు వద్దు కానీ అనుబంధాన్ని మాత్రం కాదనకు ప్లీజ్ లల్తా ప్లీజ్

'ప్రకాశ్'

మైనపు బొమ్మలా కరిగిపోతూ ఆమె అంది

'పగలు నౌకరు - రాత్రి ప్రియుడు-'

'నిజ జీవితంలో దీప్తి అద్భుత నటన-'

'పనివాడితో దీప్తి రాస క్రీడలు-'

'నెత్తే బూరెలమూకుడులో పడ్డ పనివాడి కథేమిటి?'

గుసగుసలతో ఆరంభమయి మెల్లగా స్కాండల్స్ పత్రికల కెక్కాయి కదల రూపంలో రాసాగాయి

ఎవరినోట చూచినా యివే కథలు

యిద్దరు చేరితే చాలు యివే చర్చ

అయినా యివేమీ తెలీనట్లే దీప్తి తన పని తాను చేసుకుపోతోంది ఎదుట పడి ఆమెను సత్యా సత్యాలను గురించి అడిగే ధైర్యం ఎవరికీ లేదు

ఆమె టాప్ హీరోయిన్ ప్రతిభాశాలి అయిన నటి

పూర్తిగా వస్తున్న సినిమాలు సగంలో వున్న సినిమాలు అప్పుడే ఆరంభమయిన సినిమాలు కాల్‌షీట్సు యిచ్చి వున్న సినిమాలు అగ్రిమెంట్సు అయిన సినిమాలు ప్రఖ్యాత ప్రొడ్యూసర్లందరికీ ఆమెతో పని వుంది

పత్రికల వారికి ఆమె ఇంటర్వ్యూ యివ్వటం లేదు

'అమ్మా దీప్తీ పత్రికల్లో ఆ గొడవేమిటి?' వయసులోను, స్థాయిలోను పెద్దవాడైన వో ప్రొడ్యూసర్ చివరికి వూరుకోలేక అడిగేడు

'ఏమిటి?'

'నువ్వు చూడలేదా?'

'ఊహు విన్నాను పత్రికల్లో రాతల్ని నేను పట్టించుకోను మీ రెవరూ కూడా పట్టించుకోకపోతే నేను సంతోషిస్తాను '

కాని పీల్చు అలా వదులుతుందా?

పత్రికలవారు వదులుతారా?

ఆ వొత్తిడులకు తట్టుకోలేక ఆఖరికి దీప్తి పత్రికల వారిని ఇంటర్వ్యూకు ఆహ్వానించింది

నాకు యుక్త వయసు వచ్చిన కొత్తల్లో నాకు ప్రేమ పాఠాలు చెప్పినవాడు ప్రకాశ్ ప్రేమ

అనుభవాలలో మాదుర్యాన్ని చూపించినవాడు కూడా అతనే

నేను పల్లెటూర్లో పుట్టేను బీదరికంలో పెరిగేను

అప్పట్లో నేను అందగత్తెనని ఎవరూ అనేవారు కాదు

ప్రకాశ్ నన్ను బస్తీకి తీసుకొచ్చాడు నన్నో నటిని చేసేడు నాగరికురాలిని చేసేడు కాస్తో కూస్తో విద్యావంతురాలిని కూడా చేశాడు

అప్పుడు మా మధ్య ప్రవేశించింది కమల అనే అమ్మాయి

కమల నాకన్నా చాలా అందగత్తె ఆకర్షణీయంగా వుండేది

నాటకాలలో వేషాల కోసం కమల ప్రకాశ్పైన వల పన్నింది

ఆ వలలో యిరుక్కున్నాడు ప్రకాశ్

నన్ను అన్యాయం చేయవద్దని నేను ఎన్నో విదాల అతనికి చెప్పి చూచాను ప్రాదేయపడ్డాను

అతను నా ఎదుట మెత్తబడేవాడు

కానీ వెంటనే అది గ్రహించి కమల అతడిని రెచ్చగొట్టి నామీదికి పంపేది ఏదో సాకు పెట్టి అతను నామీద చెయ్యి చేసుకొనేవాడు

ప్రకాశ్ ఆకర్షణకన్నా ప్రేమ గొప్పది ప్రేమకన్నా వివాహబంధం గొప్పది కమల తళుకు బెళుకుల వ్యామోహంలో వున్న నీవు ప్రేమ విలువను మర్చిపోయావు యీ స్థితిలో నేను మీమధ్య వుండి ఆ చిత్రహింసను భరించలేను కనుక నేను వెళ్ళిపోతున్నాను ప్రేమ విలువ తిరిగి తెల్సుకొన్ననాడు నువ్వే నన్ను వెతుక్కొంటూ వస్తావన్న నమ్మకం నాకుంది ఒక్కమాట నేను ఏ స్థితిలో వున్నా మన ప్రేమే నన్ను నడిపించే శక్తిగా వుంటుంది ఎందుకంటే ప్రేమ స్వరూప మేమిటో నాకు ఆవిష్కరింపచేసిన పురుషుడివి నువ్వే కనుక శలవ్

ఆ తర్వాత కొన్నాళ్ళు నేను ఒంటరిగా ఎన్నో కష్టాలు పడ్డాను

ఎన్నో చేదు అనుభవాలను పొందాను

చివరికి యిక్కడికొచ్చి సినిమా నటి నయ్యాను

డబ్బు పేరు సంపాదించాను

నన్ను కోరుకొనే పురుషులకి కొదవేం లేదు

కానీ నేను కోరుకొనే పురుషుడు నన్ను నన్నుగా ప్రేమించాలి

అలాంటి పురుషుడు కన్పించందే!

ప్రేమ ప్రేమ ప్రేమ

నన్ను ప్రేమించే వ్యక్తి నాకు కావాలి

నేను ప్రేమించగల శక్తి గల వ్యక్తి నాకు కావాలి

నేను ప్రేమించగల శక్తి గల వ్యక్తి కావాలి

ఎంత డబ్బున్నా ఎంత పేరు గ్లామర్వున్నా ప్రేమను పంచుకొనే పార్ట్నర్ లేని వ్యక్తి జీవితం నిష్ప్రయోజనం

పెళ్ళాయి పిల్లలున్న హీరోలకో మరొకరికో పెళ్ళాంనని అనిపించుకోటం నాకు యిష్టం లేదు

పెళ్ళి కాని హీరోలు ప్రేమ సన్నివేశాలలో నే నాతో సహజంగా నటించటానికి బిడియ పడ్డారు యిక వారు ఎజ జీవితంలో నన్ను ప్రేమించి పెళ్ళి చేసుకొంటారా?

యిలా ఆలోచిస్తుండగా ప్రకాశ్ నా దగ్గరికి వచ్చాడు

అతనన్నివిధాల కమలచేత అన్యాయం చేయబడ్డాడు

అన్నీ పోయినా అతనిలో వొక్కటి మాత్రం నిలిచే వుంది ఒకవిధంగా అది కమలతోటి అనుభవాలతో పెరిగింది కూడా

నాపట్ల అతనికున్న ప్రేమ అది

కమలతో అనుభవం అతనికి నాపట్లగల ప్రేమను పెంచింది

అయితే అతను నన్ను ప్రేమను అర్థించలేదు హక్కులకోసం పోరాడలేదు నా యింట్లో ఏదో రూపంలో ఆశ్రయం కోరేడు

కానీ నేను అతని ప్రేమను యిప్పటికీ కోరుకుంటున్నాను

మరో స్త్రీ సాంగత్యంవల్ల శారీరకంగా అతను మలినుడయినాడేమో కాని మానసికంగా అతను యదాతదంగానే వున్నాడు

మా యిద్దరికీ వొకరిపట్ల మరొకరికి గల ప్రేమ చెక్కు చెదరలేదు

ప్రిపేర్డ్ స్టేట్మెంట్ను చదువుతూ వొక్క క్షణం ఆగింది దీప్తి

అంటే మీ యింట్లో సర్వెంట్ ప్రకాశ్ అన్నమాట!

ఆమె తల వూపింది

అయితే మీ మాజీ ప్రియుడితో ప్రేమ కలాపాలు రహస్యంగా జరుపుతున్నట్లు మీరే అంగీకరిస్తున్నారుకదా? అవునా?

వ్యంగ్యంగా అన్న వొక విలేకరి మాటలకు కిసుక్కుమని నవ్వేరు కొందరు

పులిలా తలెత్తి తీక్షణంగా చూచిందామె

ఒకరి జీవితం మరొకరికి నవ్వు యితరుల జీవితాన్ని గురించి ఏమో వూహలు చేసి రాసే మీరు మిమ్మల్ని గురించి వొక్కసారి ఆలోచించుకొన్నారా? మీలో వొక్కరికైనా నిజమైన ప్రేమానుభూతిని పొందే అదృష్టం కలిగిందా? కలిగితే మీరలా కల్మషాన్ని మాత్రమే వూహించరు తీవ్రంగా అంది

ఎవరికీ మాట్లాడే ధైర్యం లేకపోయింది

అంతేకాదు కట్నాలు ఆశించకుండా పెళ్ళి చేసుకొన్న వాళ్ళెందరున్నారు మీలో? భార్య డబ్బును ఆశించని భర్త లెందరున్నారు? చేసిన తప్పును అంగీకరించి క్షమించమని భార్యను అర్థించగల ఉదారు లెందరు? భార్య నుంచి హక్కుల్ని కోరకుండా సేవకుడిగా నటించటానికైనా సిద్ధపడే వారెందరున్నారు? పెళ్ళి చేసుకొన్న భార్యను బానిసగా కాక ప్రేయసిలా చూచుకోగల రసికు లున్నారా మీలో ఎవరైనా?

బుల్లెట్స్ను మాట్ చేసినట్లు ప్రశ్నలకు మాటించిందామె

టాపిక్ను మార్చేసి సినిమా డైలాగులు చెప్తున్నారు మేడమ్ మీ కథను వదిలేసి మా కథల్ని అడుగుతున్నారు

యివి సినిమా డైలాగులు కావు మిస్టర్ జీవితం నేర్పిన డైలాగులు మిమ్మల్ని ప్రశ్నిస్తూనే నా కథ చెప్తున్నానని గుర్తించలేవా? మిమ్మల్నడిగిన ప్రశ్నల్ని మీ భార్యల్ని అడిగితే ఏం చెప్తారు? అన్నిటికీ కాదు లేదు అని సమాధానాలు చెప్పేవారు కానీ చాలామంది పురుషుల్లో లేని యీ సుగుణాలు నా భర్తలో వున్నాయని చెప్పటానికి వొక భార్యగా నేను గర్విస్తున్నాను

భర్తా?

అవును ప్రేమించి పెళ్ళి చేసుకొన్నాం పెళ్ళి చేసుకొని ప్రేమించుకొన్నాం విడిపోయినా ప్రేమను తెంచుకోకుండా పెంచుకొన్నాం యజమాని నౌకరుగా నటిస్తూ ప్రేమించుకొన్నాం యివిగో మా పెళ్ళినాటి పోటోలు యిష్టం వచ్చినట్లు ప్రకటించుకోండి

అంటే ప్రకాశ్

ప్రకాశ్ నా మాజీ ప్రియుడే కాదు తాళి కట్టిన భర్త □

